విశాలాంధ్ర
శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా

పోలీసుల అక్రమ అరెస్టులను ఖండిస్తున్నాం

సీపీఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య

విశాలాంధ్ర బ్యూరో -నెల్లూరు : నెల్లూరు జిల్లా కావలిలో దళితుడిపై వైసీపీ నాయకుడు చేసిన దాడిని తీవ్రంగా వ్యతిరేకిస్తూ టీడీపీ చలో కావలి కార్యక్రమానికి పిలుపునిచ్చిందని, అయితే ఈ కార్యక్రమానికి ఎటువంటి సంబంధం లేని సీపీఐ కావలి నియోజకవర్గం నాయకులను పోలీసులు అరెస్టు చేయడం పోలీసుల అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారని సీపీఐ నెల్లూరు జిల్లా కార్యదర్శి దామా అంకయ్య అన్నారు. మంగళవారం నెల్లూరులోని సీపీఐ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీపీఐకి సంబంధం లేని విషయాల్లో కూడా పోలీసు వారు ప్రభుత్వం మెప్పు కోసం ప్రభుత్వానికి పాలేరుగా మారి అత్యుత్సాహం ప్రదర్శిస్తూ రాజకీయ నాయకులు అరెస్టు చేసి గృహ నిర్భంధాలు చేయటం ఇటువంటి చర్యలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని పోలీసు వారు ప్రజలకు రక్షణ కల్పించకుండా ప్రజల హక్కుల కోసం పోరాడే నాయకుల్ని అక్రమ అరెస్టు చేసి జైలుకు తరలించడానికి తాము తీవ్రంగా ఖండిస్తున్నామని భవిష్యత్తులో ఎటువంటి చర్యలు జరిగితే తగిన మూల్యం చెల్లించాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. అసలు ప్రభుత్వం ప్రజా శ్రేయస్సు కోసం పోరాటాలు చేసి ప్రదర్శన చేస్తున్న వారిని అణచివేయాలనే ధోరణితో విడుదల చేసిన జీవో నెంబర్ ఒకటిని వెంటనే రద్దు చేయాలని దామ అంకయ్య ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. అలా లేని పక్షంలో సీపీఐ ఆధ్వర్యంలో అన్ని రాజకీయ పార్టీలను కలుపుకొని పెద్ద ఎత్తున ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమం చేపడుతామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. దీనిపై జరిగే పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించవలసి వస్తుందని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా

కార్యవర్గ సభ్యులు సయ్యద్ సిరాజ్, నంది పోగుల రమణయ్య పాల్గొన్నారు.

టిడిపి జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్ హౌస్ అరెస్ట్

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: దళితులపై జరుగుతున్న దమన కాండ కు నిరసనగా టీడీపీ మంగళవారం చలో కావలికి పిలుపునిచ్చిన నేపథ్యంలో టిడిపి నెల్లూరు పార్లమెంట్ అధ్యక్షుడు, నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్చార్జి అబ్దుల్ అజీజ్ ను నెల్లూరు హరినాథపురం లోని ఆయన నివాసంలో పోలీసులు మంగళ వారం హౌస్ అరెస్టు చేశారు. చలో కావలికి సంబంధించి ఎటు వంటి అనుమతి లేదని సీఐ నాయక్ అజీజ్ కు వివరించారు. అబ్దుల్ అజీజ్ ను అరెస్టు చేశారన్న సమాచారంతో నెల్లూరు జిల్లా కేంద్రంలో పలు ప్రాంతాల నుంచి టిడిపి నేతలు, కార్యకర్తలు అక్కడికి చేరుకున్నారు.

అంగన్వాడీ హెల్పర్ పోస్ట్ కు దరఖాస్తు చేసుకోవాలి..

విశాలాంధ్ర- పలేటివారిపాలెం: మండలం లో ని అత్తంటివారి పాలెం లో ఉన్న అంగన్వాడీ కేంద్రం 1లో హెల్పర్ పోస్ట్ కాళీగా ఉందని ఈ పోస్ట్ కు అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ ప్రభావతి ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని అత్తంటి వారిపాలెం లో ఉన్న అంగన్వాడి కేంద్రం 1లో హెల్పర్ పోస్ట్ ఖాళీగా ఉందని ఈనెల 11 నుండి 24 తేదీ లోపల గ్రామ వార్డు సచివాలయంలో ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని ఆమె కోరారు. దరఖాస్తు చేసుకునేవారు పదవ తరగతి పాస్ ఉండి , స్థానిక వివాహిత మహిళై ఉండి ఎస్సీ కులానికి చెందిన వారై ఉండాలని ఆమె సూచించారు. ఈ పోస్ట్ ఎంపిక ప్రభుత్వ ఉత్తర్వు ల మేరకు రూల్ ఆఫ్ రిజర్వేషన్ మేరకు జరుగుతుందని ఆమె తెలిపారు.

మా భూమి పై దౌర్జన్యం చేశారు...

- న్యాయం చేయండి...
- తహశీల్దారుకి బాధితుల వినతి

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మండలం పంగిలి గ్రామ నివాసి దేవళ్ల అంకయ్య, భార్య దేవళ్ల, గౌరి కొన్ని సంవత్సరాలుగా తమ కుటుంబ సభ్యులు అనుభంలో వున్న 5 సెంట్ల భూమిని అక్ర మించేందుకు దౌర్జన్యం చేస్తున్నారని రాపూరు మండలం లోని పంగిలి గ్రామ స్థానికులు దేవళ్ల అంకయ్య భార్య దేవళ్ళ గౌరి, రాపూరు తహశీల్దార్కు వినతి పత్రం అందజేశారు. ఈ మీడియాకు గౌరి తెలుపుతూ పంగిలి గ్రామ బిసి కాలనీ పరిధిలోని వడ్డెర కులంకు చెందిన తమ కుటుంబ వారసత్వం గా 36 సంవత్సరాల క్రితం ప్రభుత్వం మంజూరు చేసి న ఒక కాలని ఇల్లు ఉందన్నారు. తమతో కలిపి మరో 29 కుటుం బాల వారికి ఇళ్లు మంజూరు చేసి నిర్మించి ఇచ్చి ఉన్నారన్నారు. ఈ ఇళ్లకు చుట్టూ పట్టా భూములు వున్నాయని మధ్యలో ఇళ్లు ఉన్నందున ఇళ్లను ఆనుకొని ప్రభుత్వ భూములు ఉన్నాయన్నారు. ఈ భూ ములను ప్రతి కుటుంబం వా రి వారి పరిధిలో ఉన్న భూములని 05 సెం ట్లు నుండి 50 సెంట్లు వరకు ఆక్రమించు కొని అవసరానికి సరిపడా వాడుకొని మిగిలినది వారి ఆధీనంలో ఉంచుకున్నారన్నారు. ఇందులో భాగంగా తమ ఆధీనంలో కూడా కొంత భూమి వుందని కాని తమ కాలనీకి చెందిన దేవళ్ల సుబ్బరాయుడు, దేవళ్ళ చిన్నయ్య, తంబిసేట్టి వెంకటరాజ, తిరుపతి శేషాద్రి, వల్లేపు పెం చలయ్య అను వారు వారికి ఉన్న వంటి భూములను వారి అవసరాలకు సరిపడా వాడుకొని మిగిలిన భూములు ను కూడా వారి ఆధీనంలో ఉంచుకొని తమ ఆధీనంలో ఉన్న కొద్దిపా టి భూమిని దౌర్జ న్యంగా ఆక్ర మించు కోవడానికి ప్రయత్నిస్తూ వున్నారని తమ పై దాడికి వస్తు న్నారని,మాకు ఇ ళ్ల కి ఇచ్చిన భూమి పోను తమ స్వాధీనం లో వున్న భూమిని స్వాధీనం చెసుకోనెందుకు దౌర్జన్యం చేస్తూ దాడికి వస్తున్నారని, వారు కూడా ఆక్రమించి వున్న ప్రభుత్వ భూమిని కూడా సర్వే చేసి ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటే ఏ బాధ లేకుండా తమపై దౌర్జన్యానికి రాకుండా వుంటారని తమకు న్యాయం చేయాలని తహశీల్దారుకు వినతి పత్రం అందించారని దేవళ్ల గౌరి తెలిపారు.

నెల్లూరు కార్పొరేషన్ పాలకవర్గాన్ని రద్దు చేయాలి

విశాలాంధ్ర- నెల్లూరు కార్పొరేషన్: తాను అవినీతికి దూరమని చెప్పుకునే నెల్లూరు నగర శాసనసభ్యుడు అనిల్ కుమార్ యాదవ్ ఒక్కో డివిజన్ కు దాదాపు కోటి రూపాయలు ఖర్చు పెట్టాను అంటూ బహిరంగంగా చెప్పడం చూస్తుంటే ఆయన ఏ స్థాయిలో అవినీతి అక్రమాలకు పాల్పడ్డాడు అర్థమవుతుందని ఇండియన్ నేషనల్ లీగ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు సయ్యద్ సమీ హుసేని ఆరోపించారు. నెల్లూరు నగరంలోని ప్రెస్క్లబ్ లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అనిల్ కుమార్ యాదవ్ చేసిన వ్యాఖ్యలను సుమోటోగా స్వీకరించి ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోవాలని అవినీతి మార్గంతో ఏర్పడిన నగరపాలక సంస్థ పాలకవర్గాన్ని తక్షణం రద్దు చేయించాలని ఆయన డిమాండ్ చేశారు. గడచిన అసెంబ్లీ ఎన్నికల్లో తన వద్ద ఏమీ డబ్బులు లేవంటూ అప్పులు చేసి రాజకీయాలు చేశానని ప్రకటించిన ఎమ్మెల్యే ఇప్పుడు ఒక్కో డివిజన్ కు కోటి రూపాయలు వరకు ఖర్చు పెట్టించానని కాబట్టే కార్పొరేటర్లు అయ్యారని ఆయన బహిరంగంగా ప్రకటించడం చూస్తే అవినీతి ఏ స్థాయిలో జరిగిందో కంటికి కనిపిస్తుందని కాబట్టి తాను దీనిపై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. అలా అవినీతికి పాల్పడక పోతే అయ్యప్ప స్వామి సమక్షంలో ప్రమాణం చేయగలరా అని ఎమ్మెల్యే ని ప్రశ్నించారు. తనకు ప్రాణహాని ఉందని తాను మీడియా సమావేశం పెట్టి బహిరంగంగా ప్రకటించానని దానిపై కొందరు ఎమ్మెల్యే అనుచరులు ఆయన చెంచాలు సోషల్ మీడియాలో మీడియాలో అసంబద్ధత అంశాలను మాట్లాడుతున్నారని దమ్ము ధైర్యం ఉంటే నేరుగా వచ్చి నిరూపించుకోవచ్చు అని అన్నారు. ఒక ముస్లిం గా ఒక పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా అనేక సమస్యలపై ప్రశ్నిస్తున్నానని అలా చేస్తే తనను చంపేస్తారా? అంటూ ఆయన ప్రశ్నించారు. తనకు ప్యాకేజీలు ఇచ్చారని పదేపదే మాట్లాడుతున్న 420 లు ఏ నాయకుడు నాకు ఎప్పుడు ఎంత ప్యాకేజ్ ఇచ్చారో నిరూపించాలని ఆయన సవాల్ విసిరారు. ఇద్దరు ఎమ్మెల్యేలు ఇద్దరే.. అని, నెల్లూరు సిటీ ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్ అయినా, రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అయినా అందరూ అందరిని తనకు ఎవరితో లాలూచీపడి లబ్ధి పొందాల్సిన కర్మ లేదన్నారు. తామే తిరిగి అధికారంలో కొస్తామని వైసీపీ కలలు కంటోందని, అనిల్ లాంటి నాయకులు ఉంటే 170.. కాదు కదా 17 స్థానాలు కూడా రావన్నారు. ఇటీవల అనిల్ కుమార్ యాదవ్ అయ్యప్ప మాల ధరించి తమ ప్రాంతానికి వస్తే ఆయన ఏదో తప్పు చేసేశారని బిజెపికి చెందిన వారు ఆయన ఇంటి వద్దకు వెళ్లి గందర గోళం సృష్టిస్తే మొట్టమొదట ఖండించింది తానేనని అప్పు డు దానికి నాకేమైనా ప్యాకేజీ ముట్టిందా? అంటూ ప్రశ్నిం చారు. మాట్లాడే ముందు నిజానిజాలు తెలుసుకొని మాట్లాడాలన్నారు. నెల్లూరులో జరుగుతున్న అవినీతి అక్రమాలు అరాచకాలపై తమ పార్టీ జాతీయ అధ్యక్షులు దృష్టికి తీసుకెళ్లామని త్వరలోనే ఢిల్లీలోని పెద్దలకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. గిరిజన మహిళ మేయర్ అయితే ఆమెను తరచు అవమానిస్తున్నారని నగర నియోజకవర్గం లో గిరిజన మహిళను అవమానించే విధంగా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు.

భూగర్భ డ్రైనేజీ పనులు వేగవంతం చేయండి: కమిషనర్

విశాలాంధ్ర- నెల్లూరు కార్పొరేషన్: నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో నగర వ్యాప్తంగా జరుగుతున్న హడ్కో మంచినీటి సరఫరా, భూగర్భ డ్రైను అభివృద్ధి పనులను వేగవంతం చేయా లని కమిషనర్ హరిత అధికా రులను ఆదేశించారు. కార్యా లయంలో పబ్లిక్ హెల్త్, ఇంజనీరింగ్ విభాగం అధికా రులతో సమీక్షా సమావేశాన్ని మంగళ వారం నిర్వహించారు. ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ మంచినీటి సరఫరా పనులు, భూగర్భ డ్రైను పనులను అన్ని డివిజనుల్లో వేగవంతం చేయడానికి అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. అభివృద్ధి పనుల నిమిత్తం తీసిన గోతులను త్వరితగతిన పూడ్చి వేసి ప్రజలకు అసౌకర్యం కలగకుండా చూడాలని కమిషనర్ కోరారు. నిర్దేశించిన సమయానికి అన్ని అభివృద్ధి పనులనూ పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో తేవాలని సూచించారు. ఈ సమావేశంలో ప్రజారోగ్య శాఖ ఎస్.ఈ గోపాల్ రెడ్డి, ఈ.ఈ మదర్సా అలీ, నగర పాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం ఎస్.ఈ సంపత్ కుమార్, ఈ.ఈ సంజయ్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

పెద్దల పండుగలో పటిష్టమైన పారిశుద్ధ్య ఏర్పాట్లు: కమిషనర్

విశాలాంధ్ర -నెల్లూరు కార్పొరేషన్: సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ప్రతీయేటా బోడిగాడి తోటలోని సమధుల తోటలో నిర్వహించే పెద్దల పండుగలో పారిశుధ్య నిర్వహణకు పటిష్టమైన ఏర్పాట్లను చేస్తున్నట్లు నగర పాలక సంస్థ కమిషనర్ హరిత తెలిపారు. అధికారులతో కలిసి స్థానిక బోడిగాడి తోటలో జరుగుతున్న పెద్దల పండుగ నిర్వహణ ఏర్పాట్లను కమిషనర్ మంగళవారం పరిశీలిం చారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సమాధుల ప్రాంగణాలన్నీ పరిశుభ్రంగా ఉండేలా పిచ్చి మొక్కలను తొలగించాలని సూచించారు. సమాధులకు కార్పొరేషన్ ఆధ్వర్యంలో సున్నాలు వేయించాలని, పశువులు, పందులు ప్రాంగణంలో సంచరించకుండా జాగ్రత్తలు వహిం చాలని ఆదేశించారు. సమాధుల ప్రాంగణం మొత్తం పారిశుద్ధ్య నిర్వహణ చేపట్టి, ఆరోగ్యకరమైన వాతావరణం ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సమాధులను దర్శించ దానికి విచ్చేసే ప్రజల సౌకర్యార్థం విద్యుత్ వెలుగులు, మంచినీరు, తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రజ లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు, సిబ్బంది పర్యవేక్షించాలని కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ విభాగం అధికారులు సంజయ్, చంద్రయ్య, అనిల్, సచివాలయ కార్యదర్శులు, పాల్గొన్నారు.

ఘనంగా ప్రీ సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఎంఎస్ఆర్ స్పాస్టిక్ సెంటర్లో ఛైర్మన్ .చంద్ర శేఖర్రెడ్డి, స్పాస్టిక్ కన్వీనర్ సుబ్బారెడ్డి సూచనల మేరకు ప్రీ సంక్రాంతి సంబరాలు చాలా ఘనంగా నిర్వహించారు. పిల్లలకు భోగి పండ్లు, భోగి మంటలు, ముగ్గులు, మొదలగు కార్యక్రమాలు పిల్లల చేత ,తల్లిదండ్రుల చేత, ఉపాధ్యాయులు చేత ప్రతి సంవత్సరం నిర్వహించే క్రియలో భాగంగా నిర్వహించారు. ప్రిన్సిపల్ గురునాధరావు ,వైస్ ప్రిన్సిపల్ మాధురి భోగి ,సంక్రాంతి విశిష్టతను వివరించారు. ఈ కార్యక్రమంలో మెంబర్లు రవి ప్రకాష్, దాసరి రాజేంద్రప్రసాద్ ,సెక్రటరీ మస్తానయ్య, చంద్రశేఖర్ , మెంబర్ అరుణమ్మ, ప్రిన్సిపల్ గురునాధరావు సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి: ఎమ్మెల్యే

విశాలాంధ్ర- లింగసముద్రం: ప్రజలు సమిష్టి గా పని చేస్తు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ తప్పకుండా సద్వినియోగం చేసుకోవాలని కందుకూరు ఎమ్మెల్యే ఎం. మహీధర రెడ్డి అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం లో భాగంగా మంగళ వారం లింగ సముద్రం మండల పరిధిలోని విశ్వనాధపురం గ్రామం లో జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం లో కందుకూరు ఎమ్మెల్యే ఎం. మహీధర రెడ్డి పాల్గొని స్థానికులతో మాటా మంతీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పార్టీ నేతలు, కార్యకర్తలతో కలిసి ఆయన కలియ తిరిగారు. ఈ సందర్భంగా మహిధర్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామస్తులు తాము ఎదుర్కొంటున్న సమస్యల్ని ఎమ్మెల్యే కు విన్నవించు కున్నారు. అనంతరం లింగ సముద్రం గ్రామంలో జరిగిన కార్యక్రమంలో మహీధర రెడ్డి పాల్గొని ప్రసంగించారు. విశ్వనాధపురం గ్రామంలో జరిగిన కార్యక్రమంలో తహశీల్దార్ కేవికే సుధాకర్ రావు, ఇంఛార్జి ఎంపిడిఓ చంద్ర సేన్, ఎస్. ఐ.ఆవుల. వెంకటేశ్వర్లు, ఎంపిపి పి. కృష్ణయ్య, మండల వైసిపి కన్వీనర్ పి.తిరుపతి రెడ్డి, లింగ సముద్రం సర్పంచ్ పులి.రాఘవులు, మండల వైకాపా అధికార ప్రతినిధి వరికూటి. కృష్ణా రెడ్డి, ఏ.ఎం.సి. మాజీ ఉపాధ్యక్షుడు ఎం. శ్రీనివాసులు, మాలకొండ్రాయుని పాలెం సర్పంచ్ వంటేల. శ్రీనివాసులు, విశ్వనాథ పురం గ్రామానికి చెందిన వైకాపా నేతలు ఆర్.మాల కొండయ్య, శ్రీను, రమణయ్య లతో బాటు పలువురు అధికారులు, వైసీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

వివేకానందుని బోధనలు యువతకు ఆదర్శం

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: వివేకానందుని బోధనలు నేటీ యువతరానికి ఆదర్శమని కేంద్ర ప్రభుత్వ క్షేత్ర ప్రచార అధికారి పరవస్తు నాగ సాయి సూరి తెలిపారు. జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకుని నెల్లూరు జిల్లా రచయితల సంఘం, కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖలు సంయుక్తంగా మంగళవారం స్టోన్ హౌస్ పేటలోని వివేకానంద కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు, యువత వివేకానందుని బోధనలను అ అనుసరిస్తే నిజాయితీ నిబద్ధతతో జీవించగలుగుతారని సమాజంలో ఉన్నత స్థాయికి ఎదుగుతారని పేర్కొన్నారు. రచయితల సంఘం అధ్యక్షులు జయప్రకాష్ మాట్లాడుతూ యువత మనసుల నుంచి ఆత్మన్యూనతా భావం దూరం కావాలని, ఈ దిశగా వివేకానందుని జీవితం, బోధనలు స్ఫూర్తిని పంచుతాయని తెలిపారు. ఈ సందర్భంగా వివిధ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా రచయితల సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జయప్రకాష్, పాతూరి అన్నపూర్ణ ఇతర సభ్యులు వేదం సూర్యప్రకాష్, శ్రీమన్నారాయణ గౌరీ, షేక్ నజ్మా, అరుణ, కళాశాల ప్రిన్సిపాల్ రవికుమార్, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు పర్యటన

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: మాజీ ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు జనవరి14 వరకూ నెల్లూరు జిల్లా లో పర్యటన కోసం సోమవారం నెల్లూరు చేరు కున్నారు. సోమ మంగళవారం ఆయన వెంకటాచలంలోని స్వర్ణ భారతి ట్రస్ట్ లో బసచేశారు. జనవరి 11న ఉదయం 11 గంటల నుంచి త్రిబాషా సహస్ర అవధాని వద్దిపర్తి పద్మాకర్ సంక్రాంతి ప్రాశస్త్యాన్ని వివరిస్తారు. సాయంత్రం నెల్లూరు ట్రంక్ రోడ్ శివాజీ సెంటర్ లో గోదాదేవి కళ్యాణోత్సవంలో పాల్గొంటారు. ఆరోజు ఉదయ గిరి, ఆత్మకూరులకు చెందిన సందర్శకులను వెంకటాచలం స్వర్ణభారత్ ట్రస్ట్ లో ప్రత్యేకంగా కలుస్తారు. జనవరి 12న ఉదయం 10 గంటలకు స్వామి వివేకానంద జయంతి జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకుని అక్షర విద్యాలయంలో ఉన్న వివేకానందుని విగ్రహానికి నివాళులు అర్పించి, విద్యా ర్థులను ఉద్దేశించి ప్రసంగిస్తారు. అనంతరం కుటుంబ సభ్యులు, విశ్వవిద్యాలయ పాత మిత్రులతో కలసి గడుపుతారు. జనవరి 13 ఉదయం 10 గంటలకు వెంకటాచలం స్వర్ణభారత్ ట్రస్ట్ లో ఏర్పా టు చేసిన సంక్రాంతి సంబరాల్లో పాల్గొని ప్రసంగిస్తారు. ఈ కార్యక్ర మంలో సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ నాగేశ్వర రావు ముఖ్య అతిథిగా పాల్గొంటారు.జనవరి 14 ఉదయం నెల్లూరులోని కుమారుడి నివాసంలో భోగి పండుగ కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం పినాకిని ఎక్స్ ప్రెస్ లో చెన్నై బయలుదేరి వెళతారు.



ప్రైవేట్ స్కూళ్ల దోపిడీ

- కళాశాల ఫీజు మాదిరిగా వసూళ్లు
- జలగల్లా పీడిస్తున్న ప్రైవేటు స్కూళ్ల యాజమాన్యం
- లక్షల పెట్టుబడి.సంవత్సరానికి కోట్లు ఆదాయం
- నిద్రావస్థలో విద్యాశాఖ అధికారులు

విశాలాంధ్ర-కలువాయి: కలువాయి మండల కేంద్రంలో ప్రైవేటు స్కూళ్ల దోపిడీకి అడ్డు అదుపు లేకుండా పోయింది. అధిక ఫీజులు వసూలు చేస్తూ లక్షలు పెట్టుబడి పెట్టి కోట్లు గడిస్తున్న ప్రైవేట్ స్కూళ్ల యాజమాన్యం మనకేం అవదులే అన్నట్లుగా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. కలువాయి లోని ప్రైవేట్ స్కూల్లో యాజమాన్యం సిండికేట్ రూపంలో వేలకు వేలు ఫీజు వసూలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను ఆందోళనలో ముంచె తున్నారు. ప్రభుత్వం నిర్ణీత ఫీజు నిర్ణయిస్తే వీరికి మాత్రం ఏమీ పట్టీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. ఒకటి నుండి మూడో తరగతి వరకు రూ.11 వేలు నుండి రూ.12000 వేలు ఫీజులు, 4నుండి 6 వరకు 13 నుండి రూ.15000 వరకు ఏడు నుండి పదవ తరగతి వరకు రూ.16 వేలు నుండి రూ.29000 వరకు ఫీజులు వసూలు చేస్తున్నారు. కూలి నాలి పనిచేసుకుంటున్న విద్యార్థుల తల్లిదండ్రులు తమ బిడ్డలైన బాగా చదువుకొని ఉన్నత మంచి స్థానాల్లో ఉండాలని కోరుకుంటున్న తల్లిదండ్రులు వారి ఆశయాలకు ప్రైవేటు స్కూల్లో యాజమాన్యం మాత్రం వారి తూట్లు పొడుస్తున్నారు. ఎవరైతే మాకేమి మాకు మాత్రం డబ్బులు వసూలు అయితే చాలు అన్నట్లు వ్యవహరిస్తున్నారు అంతేకాకుండా ఇటీవల దసరా సెలవులు అప్పుడు ప్రాజెక్టు వర్క్ లో అంటూ ఆరు నోటు పుస్తకాలను 550 నుండి 650 వరకు వసూలు చేశారు బయట షాప్ లో కొనాలంటే వంద రూపాయల తో అయిపోతుంది . దీనిలో కూడా విద్యార్థుల్ని భయపెట్టి హింసిచ్చి వసూలు చేశారు మరియు పార్టీ పుస్తకాలు విషయంలోనూ ప్లే క్లాస్ వారికి వెయ్యి రూపాయలు ఎల్కేజీ వారికి 1500 నుండి రెండు వేల వరకు ఒకటవ తరగతి నుండి రెండవ తరగతి మూడవ తరగతి వారికి 2000 రూపాయలు నుండి 3500 రూపాయల వరకు, నాలుగవ తరగతి నుండి ఆరో తరగతి వరకు 3500 నుండి 5,500 వరకు, ఏడవ తరగతి నుండి పదవ తరగతి వరకు 5500 నుండి 8000 వేల రూపాయల వరకు వసూలు చేస్తున్నారు అంతేకాకుండా బెల్టు ఐడి కార్డు కోసం150 రూపాయలు నుండి 250 రూపాయలు వరకు వసూలు చేస్తున్నారు. అంతేకాక వాన్ ఫీజులు బస్సు ఫీజులు, హాస్టల్ ఫీజు అంటూ వేల రూపాయలు ఆర్జిస్తున్నారు. ఇవన్నీ సరిపోవంటూ స్కూల్ ఫీజు తో పాటు పరీక్షల నిర్వహణ ఖర్చు అంటూ ఒక్కొక్క తరగతికి వెయ్యి రూపాయలు నుండి రెండు వేల రూపాయల వరకు వసూలు చేస్తున్నారు. ఇలా జరుగుతున్న విద్యాశాఖ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. ఇటు ప్రజలు అటు విద్యార్థుల తల్లిదండ్రులు అటువంటి స్కూల్లో యాజమాన్యంపై చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని కోరుకుంటున్నారు.

దొడ్డంరెడ్డికి అభినందనలు తెలిపిన పడుగుపాడు

విశాలాంధ్ర - కోవూరు: తమ శాఖలో రాష్ట్ర స్థాయిలలో పదవి పొందిన దొడ్డంరెడ్డి నిరంజన్ బాబుకు పడుగుపాడు వి ఎస్ ఎస్ చైర్మన్ రామిరెడ్డి మల్లికార్జున రెడ్డి మంగళవారం శాలువా కప్పి అభి నంద నలు తెలిపారు. వీరితో పాటు కోవూరు ఏసీ లలిత, ఎపిఎం వెంకటస్వామి, డిటి కృష్ణప్రసాద్, సీఈవో

గోవర్ధనరెడ్డి , పలువురు నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

రోడ్డు వేసి ప్రాణాలు కాపాడండి..

- ప్రయాణం నరకప్రాయం..
- ప్రభుత్వం చొరవచూపాలని వినతి

విశాలాంధ్ర-మర్రిపాడు: అసలే ఇరుకైన రోడ్డు అడుగడుగునా గుంతలు ఇటీవల కురిసిన వర్షాలకు మరింత ప్రమాదకరంగా మారింది.మార్జిన్లు పూర్తిగా దెబ్బతినడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు. నందవరం నుంచి ఉదయగిరి వైపు సుమారు 55 కిలోమీటర్లు రోడ్డు అడుగడుగునా దెబ్బతిని గుంతలమయం అయింది. చుట్టుపక్కల 200 గ్రామాలను కలిపే ప్రధానమైన రోడ్డు నిత్యం వాహనాలతో రద్దీగా ఉంటుంది. నందవరం, ఉదయగిరి, ఆత్మకూరు, నెల్లూరు, చినమా చానూరు, పోలిరెడ్డిపల్లి, నందిపాడు గ్రామాల మధ్య పరిస్థితి దారుణంగా ఉందని ప్రజలు వాపోతున్నారు. వున్న ఒక్క సింగిల్ రోడ్డు మార్జిన్లు దెబ్బతిని ప్రమాదకర పరిస్థితుల్లో ప్రయానాలు చేస్తున్నామంటున్నారు. ప్రయాణికులు 20 కిలోమీటర్లు ప్రయాణించడానికి సుమారు రెండు గంటల సమయం పడు తుందని గోతులతో వాహనాలు పాడైపోతున్నాయి వాహనదారులు అంటు న్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు రాత్రి వేళలో అత్యవసర ప్రయాణాలు చేయడానికి ఆలోచించాల్సిన పరిస్థితి ఏర్పడింది. చినుకు పడితే ఈ రోడ్డు పై ప్రయాణించలంటే నరకప్రాయం గా తయారయిందని దీంతో ప్రమాదాలు జరిగి ఆస్కారం ఉందని వాహన దారులు, ప్రజలు తెలుపుతున్నారు. డబుల్ రోడ్డు కోసం అధికారులకు విన్నవించుకున్న పట్టించుకోవడంలేదని వాపోతు న్నారు.ప్రధాన పట్టణాలకు వెళ్ళడానికి ఎక్కువ సమయం పడుతుందం టున్నారు. ఆరు నెలల నుంచి వెంకటాపురం రిజర్వాయర్ కోసం గ్రావెల్ మట్టి తరలిస్తున్న టిప్పర్ల వల్ల రోడ్డు అధ్వానంగా తయారు అయిందన్నారు. అక్కడక్కడ గోతుల్లో కొందరు తాత్కాలికంగా నల్లరేగడి మట్టి పోయడంతో వాహనాలు జారి పోతున్నాయని ప్రభుత్వం చొరవచూపాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

అంగన్‌వాడీ సహాయకుల నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర- బిట్రగుంట: ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని బోగోలు , కావలి, జలదంకి మండలాలలో ఖాళీగా వున్న ఐదు అంగన్‌వాడి సహాయకుల ఉద్యోగాలకు అర్హత కలిగిన అభ్యర్థు లు ఈ నెల 11వ తేదీ నుండి 24వతేదీ లోపు ఆయా సచివాలయాలలో ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ప్రాజెక్టు అధికారి సిహెచ్ పద్మజా కుమారి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రాజెక్టు పరిధిలోని చౌదవరం బిసిడి, ఆదిరెడ్డి పాలెం మెయిన్ ఓసి, గమల్లపాలెం బిసిబికి, కావలి తుపాన్ నగర్ బిసిఎలకు కేటాయించారని, అభ్యర్థులు 10వ తరగతి పాసై వుండడంతో పాటు 21 నుండి 35 సంవత్సరాల లోపు వారై వుండి, స్థానిక వివాహిత మహిళలై ఉండాలన్నారు. ఎంపిక ప్రక్రియ నిబంధనలకు లోబడి జరుగుతుందని తెలిపారు.

రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం నిర్బంధ పాలన

విశాలాంధ్ర- బిట్రగుంట: రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం నిర్బంధ పాలన సాగిస్తోందని దళితులపై జరుగుతున్న దాడులు, అక్రమ కేసులకి నిరసనగా టీడీపీ చలో కావలి కార్యక్రమం చేపట్టింది. అందులో భాగంగా పోలీసులు ఎక్కడికక్కడ నోటీసులు ఇస్తూ నాయకులను, కార్యకర్తలను, దళిత నాయకులను అడ్డుకున్నారు. అందుకు నిరసనగా బోగోలు మండలం బిట్రగుంటలో మండల అధ్యక్షులు మాలేపాటి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమానికి మండల ప్రధాన కార్యదర్శి లిల్లేపల్లి సుధీర్‌బాబు, తెలుగు యువత అధ్యక్షులు అన్నంగి ఆదిశేషయ్య, పార్టీ సీనియర్ నాయకులు దొడ్ల అంజయ్య , కాంద్ర రఘురాంనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల అక్రమ అరెస్టులను ఖండిస్తున్నాం: సీపీఐ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు జిల్లా కావలిలో దళితుడిపై వైసీపీ నాయకుడు చేసిన దాడిని తీవ్రంగా వ్యతిరేకిస్తూ టీడీపీ చలో కావలి పిలుపులో భాగంగా సీపీఐ కావలి నియోజకవర్గం నాయకులను అరెస్టు చేయటం పోలీసుల అత్యుత్సాహం ప్రదర్శిస్తు న్నారని సీపీఐ కందుకూరు నియోజకవర్గం కార్యదర్శి బి సురేష్ బాబు అన్నారు. సీపీఐకి సంబంధం లేని విషయాల్లో కూడా పోలీసు వారు ప్రభుత్వం మెప్పు కోసం ప్రభుత్వానికి పాలేరుగా మారి అతి ఉత్సాహం ప్రదర్శిస్తూ రాజకీయ నాయకులు అరెస్టు చేసి గృహనిర్బంధాలు చేయటం ఇటువంటి చర్యలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని పోలీసు వారు ప్రజలకు రక్షణ కల్పించకుండా ప్రజల హక్కుల కోసం పోరాడే నాయకుల్ని అక్రమ అరెస్టు చేసి జైలుకు తరలించడానికి తాము తీవ్రంగా ఖండిస్తున్నామని భవిష్యత్తులో ఎటువంటి చర్యలు జరిగితే తగిన మూల్యం చెల్లించాల్సి వస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ కార్యవర్గ సభ్యులు ఎకెకె హుస్సేన్ , ఏఐవైఎఫ్ అధ్యక్షులు చేవూరు దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

ఎస్‌డిఎం క్రికెట్ పోటీలు ప్రారంభించిన ఎస్ఐ

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మండలం లోని పెనుబర్తి గ్రామం లో టీడీపీ మండల ఉపాధ్యక్షుడు ఎస్ డి ఖాజా మొహిద్దీన్ ప్రత్యక్ష పర్యవేక్షణలో ఎస్‌డి ఎం క్రికెట్ టో ర్నమెంట్ ను రాపూరు పోలీస్ ఎస్ఐ క్రాంతి కుమార్ చేతులు మీదు గా టోర్నమెంట్ ను ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భం గా ఖాజామోహద్దిన్ మాట్లాడుతూ తొలుత సోమవారం8 జట్టుల పాల్గొన్నాయని, మొత్తం 4 మండ లాల నుంచి 36 జట్టులు పాల్గొం టున్నాయని ఈ టోర్నమెంట్ లో మొదటి బహుమతి రూ.15వేలు, రెండవ బహుమతి రూ.7 వేలు నిర్ణయించామని ఖాజామెహ ద్దిన్ తెలిపారు.

పోలీసు పహారాతో చలో కావలి భగ్నం

- నాయకులు ఎక్కడికక్కడ అరెస్టు
- వీలైన చోట అంబేద్కర్ విగ్రహాల వద్ద నిరసన
- టీడీపీ నాయకులు, కమ్యూనిస్టులు అరెస్ట్

విశాలాంధ్ర - కావలి : భారీ ఎత్తున మోహరించిన పోలీసు బలగాలు 'చలో కావలి' కార్యక్రమాన్ని భగ్నం చేశాయి. దళితుల పై జరుగుతున్న దాడులను నిరసిస్తూ టీడీపీ ఎస్సి సెల్ నేతలు, ప్రజా సంఘాలు, దళిత సంఘాలు, కమ్యూనిస్టు నాయకులు మంగళ వారం చలో కావలి కి పిలుపు నిచ్చారు. దీనికి పోలీసుల అనుమతి లేదని, జీవో నెంబర్ 1 ప్రకారం అరెస్ట్ చేస్తామని పోలీసులు ముందస్తుగా హెచ్చరించారు. ముందస్తుగా నేతలందరికీ నోటీసులు అందజేసి కార్యక్రమంలో పాల్గొన కూడదని తెలిపారు. అయిన ప్పటికీ కార్యక్రమంలో పాల్గొనడానికి వస్తున్న నేతలను ఎక్కడికక్కడ అరెస్ట్ చేశారు. పోలీసులు జల్లెడ పట్టి కార్యకర్తలను, నాయకులను అరెస్ట్ చేశారు. కావలి నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి మాలేపాటి సుబ్బానాయుడు, మునిసిపాలిటీ పరిధిలోని బుడంగుంట వద్ద అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించి, వినతి పత్రం అందజేశారు. అనంతరం నిరసన చేపట్టారు. విషయం తెలుసు కున్న పోలీసులు అక్కడకి చేరుకొని సుబ్బనాయుడును జలదంకి పోలీస్ స్టేషన్ కు తరలించారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు పసుపులేటి పెంచలయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు తాళ్లూరి మాల్యాద్రి, కెవిపిఎస్‌జిల్లా కార్యదర్శి ఆలూరి తిరుపాలు, సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి కరవది భాస్కర్, తదితరులను స్థానిక రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ కు తరలించారు. సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి కొప్పోర్తి నాగరాజు సాయిపేట నుండి కావలి వస్తుండగా మార్గమధ్యంలో అరెస్ట్ చేసి గుడ్లూరు పోలీస్ స్టేషన్ కు తరలించారు. నిరసన తెలపడానికి వచ్చిన జనసేన జిల్లా కార్యదర్శి వెంకటసుబ్బయ్య, పట్టణ అధ్యక్షుడు పొబ్బ సాయి విఠల్, జనసైనికులను పోలీసులు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. టీడీపీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఏగూరి చంద్రశేఖర్ బుర్కా వేషధారణలో వచ్చి భారీ ఎత్తున పోలీసుల వలయాన్ని దాటుకొని స్థానిక బ్రిడ్జి సెంటర్ లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. దళితులకు న్యాయం చేయాలని అంబేద్కర్‌కు విన్నవించారు. వెంటనే మేల్కొన్న పోలీసులు అతనిని అదుపులోకి తీసుకున్నారు. సాయంత్రం వరకు పోలీసులు నాయకులను అదుపులో తీసుకున్నారు. కావలి లోని హై టెన్షన్ వాతావరణం సాయంత్రానికి సద్దుమణిగింది.

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని మూలుముడి గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్ ను వైసీపీ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి మంగళవారం ఉదయం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడారంగ అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నా మన్నారు.ఇప్పటికే నెల్లూరు రూరల్ లో సుమారు 5000 కిట్లను పంపిణీ చేశామన్నారు. రూరల్ నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్ లలో క్రీడా పోటీలు జరుగుతాయని పేర్కొన్నారు. యువత కీడలలో రాణించటంతో పాటు క్రీడా స్ఫూర్తిని పెంపొందిం చుకో వాలని సూచించారు. నెల్లూరు రూరల్ లో అభివృద్ధే లక్ష్యంగా నిరంతరం పని చేస్తు న్నామన్నారు. ఈ కార్యక్రమంలో ములుముడి సర్పంచ్ కరుణాకర్, వేదగిరి లక్ష్మి నరసింహస్వామి దేవస్థానం ఛైర్మన్ వేమిరెడ్డి సురేంద్ర రెడ్డి, మన్నం గోపి, మండల కోప్షన్ సభ్యులు మొహిద్దిన్,కోమరపుడివైస్ సర్పంచ్ చిన్నయ్య,వైస్ సర్పంచ్ మన్సూర్,రామ్గోపాల్, రమణమ్మ, వెంకటేశ్వర్లు, మల్లయ్య పాల్గొన్నారు.

వైసీపీ పాలనలో దళితులకు రక్షణ కరువు

టీడీపీ జాతీయ ప్రధానకార్యదర్శి బీద రవిచంద్ర యాదవ్

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: రాష్ట్రం లో వైసీపీ ప్రభుత్వం నిర్బంధ పాలన సాగిస్తోంది. వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలపై పెల్లుబుకుతున్న ప్రజా ఆందోళనలను జీవో నెంబర్ వన్ తో కప్పి పుచ్చే ప్రయత్నం చేస్తోంది. దళితులపై జరుగుతున్న పోలీసు వేధింపులు, వైసీపీ నేతల దాడులపై ప్రశ్నించేందుకు తలపెట్టిన "ఛలో కావలి" కార్యక్రమం ను వైసీపీ ప్రభుత్వం కుట్ర పూరితంగా భగ్నం చేసింది. ప్రశ్నించే దళిత గొంతు కలను వైసీపీ ప్రభుత్వం నొక్కే ప్రయత్నం చేస్తోందని టీడీపీ జాతీయ ప్రధానకార్యదర్శి బీద రవిచంద్ర యాదవ్ అన్నారు. వందలాది మంది పోలీసులతో, అడుగడుగునా బారికేడ్ల తో కావలి పట్టణం ను దిగ్బంధించి "చలో కావలి" కార్యక్రమం ను అడ్డుకుంది. దళిత యువకులు కరుణాకర్, పైడి హర్ష, తేజ లను వేధింపులకు గురి చేసిన వైసీపీ నేతలపై, పోలీసులపై కఠినమైన చర్యలు తీసుకోవాలన్నారు. స్థానిక శాసన సభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ప్రోద్బలం తోనే దళితుల పై వేధింపులు అధికమ య్యాయని, ప్రశ్నించిన దళితులకు ఆత్మహత్య లే సమాధానం అవుతున్నాయన్నారు. వైసీపీ నేతలు, వారి ప్రోద్భలం తో పోలీసులు చేస్తున్న వేధింపులను తాళలేక దళితులు ఆత్మహత్య లకు పాల్పడుతున్నారు. వేధించిన వారిని విడిచిపెట్టి ఆత్మహత్యలకు పాల్పడిన వారిపై పోలీసులు కేసు నమోదు చేస్తున్నారు.గృహ నిర్బంధం, అక్రమ అరెస్టు లతో జిల్లా లోని టిడిపి నేతలను, ఎస్సీ నేతలను అడ్డుకోవడం పిరికిపంద చర్య అన్నారు. వైసీపీ ప్రభుత్వ చర్యలను ఖండిస్తున్నామన్నారు.

డిగ్రీ కళాశాలలో బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు యూత్ క్లబ్ నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ రాపూరు పంచాయతీ పరి ధిలోని బిట్3 పరిధి లోని గూడూరు ప్రభు త్వ డిగ్రీకళాశాలలో నిర్వహిం చారని ఈ కార్యక్రమం ప్రారంభానికి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ హరినాథ్ సివికె ప్రిన్సిపాల్ హాజరయ్యారు. స్పోర్ట్స్ లో వాలీబాల్ ఖో ఖో 100 మీటర్ల పరుగు లాంగ్ జంప్ క్రీడలు నిర్వహించారని సినిమా బహుమతులు ఇచ్చారని క్రీడల వల్ల మానసిక ఆనందం, ఉత్సాహం, ఉల్లాసం ఎక్కువ పెరుగు తుందన్నారు. క్రీడలకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వా లని, ఈ కార్యక్రమం లో రాపూరు యూత్ క్లబ్ అధ్య క్షులు శివ కుమార్ ఉపాధ్యక్షులు పెంచలయ్య ముఖ్య అతిథి గా, సీఐ నాగ మల్లేశ్వరరావు విశిష్ట అతిథిగా, డిస్టిక్ యూత్ ఆఫీ సర్ మహేందర్ రెడ్డి, వినాయక కళాశాల ప్రిన్సిపాల్ పవన్ పి ఈ టి నరసింహ నెహ్రూ యువ కేంద్ర వాలంటీర్స్, విష్ణు యోగి ఉమాదేవి, విద్యార్థులు పాల్గొన్నారు.

హెల్పర్ పోస్ట్ కు దరఖాస్తు చేసుకోవాలి

విశాలాంధ్ర- ముత్తుకూరు: ముత్తుకూరు కొత్త దళితవాడ లో ఉన్న అంగన్వాడీ కేంద్రంలో హెల్పర్ పోస్ట్ కు అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ లలితాంబ తెలిపారు. మంగళ వారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ ముత్తుకూరు కొత్త దళిత వాడ లో ఉన్న అంగన్వాడి కేంద్రంలో హెల్పర్ పోస్ట్ ఖాళీగా ఉందని ఈనెల 11 నుండి 24 తేదీ లోపల వార్డు సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలని ఆమె కోరారు. దరఖాస్తు చేసుకునేవారు పదవ తరగతి పాస్ అయి, స్థానిక కోడలై, ఎస్సీ కులానికి చెందిన వారై ఉండాలని ఆమె సూచించారు. ఈ అంగన్వాడీ లో ఉన్న హెల్పర్ పదవీ విరమణ చేయడంతో ఈ కాళీ ఏర్పడిందని ఆమె తెలిపారు.

వీధిలైట్లు మరమ్మతులు చేయించిన సర్పంచ్

విశాలాంధ్ర- వలేటివారిపాలెం: మండలంలోని అంకభూపాలపురం పంచాయ తీలో ని అంకభూపాలపురం మరియు రామచంద్రాపురం గ్రామాలలో ఇటీవల కురిసిన వర్షాలకు వీధి దీపాలు మరమ్మతులకు గురికావటంతో రాత్రి వేళల్లో ప్రజలు ఇబ్బందులు పడుతుండడంతో స్పందించిన సర్పంచ్ ప్రగడ ఆదిలక్ష్మి ఆధ్వర్యంలో విద్యుత్ దీపాలకు మంగళవారం మరమ్మతులు చేయించారు. గ్రామ సర్పంచ్ గా ప్రజలు ఎన్నుకున్నందుకు వారి సమస్యల పరిష్కారమే తన లక్ష్యంగా సర్పంచ్ ప్రగడ ఆదిలక్ష్మి నిరంతరం ప్రజలతో మమేకమై ప్రజల సమస్యల వివరాలు సేకరించి పరిష్కరిస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తూ ప్రజల అభిమా నాన్ని పొందుతున్నారు. వీధిదీపాలు నిరంతరం వెలిగేలా పర్యవేక్షించి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని విద్యుత్ సిబ్బంది ని కోరారు. సకాలంలో స్పందించి వీధిలైట్లు వెలిగేలా చూసిన పంచాయితీ సర్పంచ్ ప్రగడ ఆదిలక్ష్మి ని ప్రజలు అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రగడ ఆదిలక్ష్మి తో పాటు కార్యదర్శి అనిల్, ప్రగడ వెంకటేశ్వర్లు,బొమ్మిరెడ్డి తిరుపతిరెడ్డి విద్యుత్ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాల్లో ఎన్ఆర్ఐ దుగ్గిరెడ్డి

విశాలాంధ్ర-మర్రిపాడు: మర్రిపాడు మండలం చాబోలు గ్రామానికి చెందిన ఎన్ ఆర్ ఐ దుగ్గిరెడ్డి కృష్ణ ప్రసాద్ రెడ్డి అభాగ్యులకు సేవా కార్యక్రమాలు నిర్వహించి నేనున్నానంటూ వారికి భరోసా కల్పిస్తున్నారు. ఆయన సేవలు ప్రసంసనీయంగా పలువురు తెలుపుతున్నారు.సివిల్ ఇంజనీర్ గా ఇరవై దేశాల్లో కన్సలెంట్ గా సాంఘీక, సేవా కార్యక్రమాల్లో పాల్గొంటు మరోవైపు సొంత గ్రామాన్ని మరువలేదు. సొంత గ్రామం చాబోలు లో ప్రజల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు.అంతేకాక బెంగుళూరు, స్వగ్రామాలలో యాభై మంది పిల్లలను చదివిస్తూ వారి జీవితాల్లో వెలుగు నింపి వాళ్ళ కళ్లలో ఆనందాన్ని చూస్తున్నారు. యువతను క్రీడల్లో భాగస్వాములు చేస్తూ గ్రామం లో టోర్నమెంట్ నిర్వహించి బహుమతులు అందజేస్తూ వచ్చారు. కరోనా సమయంలో పేద కుటుంబాలకు నిత్యావసర సరుకులు తో పాటు ఆర్థిక సాయం చేసి ఆదుకున్నారు. జర్నలిస్ట్ లకు నిత్యావసర సరుకులు అందజేసి శభాష్ అనిపించుకున్నారు.పేద కుటుంబాలకు అన్నీ తానై విద్య, వైద్యం కి సహాయ సహకారాలు అందిస్తూ ఆదుకున్న మంచి మనసున్న వ్యక్తని ప్రజల నుండి మన్ననలు పొందుతున్నారు. ఎమ్మెల్యే విక్రమ్ రెడ్డి అనుచరుడు గా ప్రతి కార్యక్రమం లో పాల్గొంటు వైసిపి కి పలువురిని ఆకర్షితులను చేస్తున్నారు.కృష్ణ ప్రసాద్ విలేకరుల తో మాట్లాడుతూ సొంత గ్రామానికి,మండల ప్రజలకు సేవ చేయా లన్న తపనతో తన తండ్రి పేరిట సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ సంతృప్తి కర ఆనంద జీవితాన్ని గడుపుతున్నట్టు తెలిపారు.తన తండ్రి తనకు ఇచ్చిన జన్మ సార్థకత కోసం సొంత మండల ప్రజలకు సేవ చేయాలన్న ఆశయం తో ముందు కొచ్చినట్లు చెప్పారు. ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి సేవలో పాలుపంచుకోవాలన్న ముఖ్య ఉద్దేశం తో నియోజకవర్గ అభివృద్ధికి తాను కొంత ఆర్థిక సాయం అందించాలను కుంటున్నట్లు తెలిపారు.

దళితులపై దాడులు అధికమయ్యాయి..

విశాలాంధ్ర బ్యూ రో- నెల్లూరు: రాష్ట్రవ్యాప్తంగా దళితుల మీద దా డులు ఎక్కువయ్యాయని నెల్లూరు జిల్లాలో గుల కందుకూరు ఉదయ గిరి నారాయణ ఘటన చూశామని, మర్రిపాడు పాడులో ఒక ఘటన చూశామని, మొన్న కావలి నియోజక వర్గం దగదర్తి మండలం బాడుగుల పాడులో పెట్రోల్ బంకుల పని చేస్తున్న తేజ మీద మహేష్ నాయుడు అనే వ్యక్తి కర్రలతోనూ కొట్టిన ఘటన చూశామని, అయితే రాడ్లతో కర్రలతో కొడితే 307 పెట్టాలని చెప్పటం జరిగిందని తేజ మీద దాడి చేసిన వారి మీద 307 కేసు పెట్టాలని దళితుల మీద దాడిని ఆపాలని చలో కావలి పిలుపునిస్తే సిపిఎం నాయకులు, సిపిఐ నాయకులు, న్యూ డెమోక్రసీ నాయకులు, టిడిపి నాయకుల్ని అరెస్టు చేయడం దుర్మార్గ మైన చర్య అని జీవో నెంబర్ ఒకటిని తీసుకువచ్చి ప్రజా సమస్యల మీద పోరాడే వారి మీద నిర్బంధాలు విధించడం సరైన చర్య కాదని వెంటనే జీవో నెంబర్ ఒకటిని రద్దు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి పోలం రమేష్ సిపిఎం జిల్లా కార్యదర్శి సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు, మోహన్ రావు తెలిపారు.

పోలీసులతో వేధింపులు, కక్షసాధింపులు

- దళితులకు బతికే హక్కు లేకుండా చేయడం దుర్మార్గం- నియంత పాలనలో ప్రశ్నార్థకంగా ప్రజాస్వామ్యం
- టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అన్ని వర్గాలపై దాడులు, దౌర్జన్యాలు పెరిగిపోయాయిపోలీసుల చేతిలో కొందరు లాక్ అప్ డెత్ అయితే మరి కొందరు పోలీసుల చిత్రహింసలు భరించలేక ఆత్మహత్య చేసుకున్నారు.వైసీపీ నాయకుల దాడులతో కొందరు అమాయకులు ప్రాణాలను కోల్పోయారని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. నెల్లూరు జిల్లా కావలి నియోజకవర్గంలో అయితే ఈ ఘటనలు మరింత ఎక్కువై వైసీపీ నాయకుల అరాచకాలు పరాకాష్టకు చేరాయన్నారు. మొన్న ఆత్మహత్య చేసుకున్న కరుణాకర్ తన ఆత్మహత్యకు గల కారణాన్ని వివరిస్తూ జిల్లా ఎస్పీకి నాలుగు పేజీల లేఖ రాశారుటీడీపీ ఆధ్వర్యంలో విషయాన్ని జాతీయ కమిషన్ దృష్టికి తీసుకుని వెళ్లడంతో పాటు ఆ కుటుంబాన్ని టీడీపీ యువనేత నారా లోకేష్ బాబు వచ్చి పరామర్శించి ఆదుకున్నారన్నారు. జాతీయ ఎస్సీ కమిషన్ ద్వారా కరుణాకర్ కుటుంబానికి ఆర్థిక సాయం అందేలా చూశామని, నిన్న హర్షపై వైసీపీ నాయకుల ఒత్తిళ్లతో పోలీసుల రౌడీషీట్ ఓపెన్ చేసి చిత్రహింసలకు గురి చేశారన్నారు. పోలీసులు చిత్రహింసలు భరించలేక ఆత్మహత్యాయత్నం చేసిన హర్ష ప్రాణాపాయ స్థితిలో చావు బతుకుల్లో ఉన్నాడన్నారు. టీడీపీ నాయకుల ఖర్చుతో మెరుగైన వైద్యం కోసం చెన్నై అపోలో ఆసుపత్రి తరలించారన్నారు. ఆ వెంటనే తేజా అనే దళిత యువకుడిని వైసీపీ నాయకుడు అరగంటసేపు కింద పడేసి మరి అతి దారుణంగా తీవ్రంగా కొట్టాడుదళిత యువకుడ్ని కొట్టిన ఆ వైసీపీ నాయకుడికి స్టేషన్ బెయిల్ ఇచ్చి మరి వదిలేశారుదళిత సోదరులంటే వైసీపీ ప్రభుత్వానికి ఎందుకు అంత చులకనా? అని ప్రశ్నించారు. ప్రభుత్వానికి చులకన ఉండడంతోనే దళిత సోదరులపై వరుస దాడులు, దౌర్జన్యాలు ఎక్కువైపోయాయి టీడీపీ ఎస్సీ సెల్ విభాగం ఆధ్వర్యంలో చలో కావలి కార్యక్రమానికి పిలుపునిస్తే జరగనివ్వకుండా పోలీసులు అడుగడుగునా అడ్డుకుంటున్నారన్నారు. చలో కావలి కార్యక్రమానికి వస్తున్న టీడీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఎమ్మెస్ రాజును పోలీసులు నిర్బంధించి నిన్న రాత్రి నుండి నెల్లూరు, ఒంగోలు జిల్లాల్లో ఇప్పటికే వివిధ పోలీస్ స్టేషన్లకు మార్చారుజిల్లాలోని దళిత నాయకులు, టీడీపీ నాయకులను ముందస్తు హౌస్ అరెస్టులంటూ పోలీసులు అడ్డుకుంటున్నారునిన్న రాత్రి హైదరాబాద్ నుండి వచ్చిన నన్ను నా ఇంటి దగ్గర సోమవారం రాత్రి నుండే హౌస్ అరెస్టు అంటూ అడ్డుకున్నారు. ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై నిరసన తెలిపే స్వేచ్ఛ, హక్కు కూడా లేదా కొత్తగా వైసీపీ ప్రభుత్వం జీవో నెంబర్ ఒకటిని తెరపైకి తెచ్చి నిరసనలు తెలపనియకుండా అడ్డుకుంటుండడం సిగ్గుచేటు అన్నారు. దళిత సోదరులకు బతికే హక్కు లేకుండా చేస్తున్నారు. దీన్ని తాము సహించబోమని, రాష్ట్రం ఏమైపోతుంది? నియంత పాలనతో ప్రజాస్వామ్యమే ప్రశ్నార్థంగా మారే పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రజలందరూ ఏకమై ప్రజాస్వామ్యం కోసం పోరాడాల్సిన సమయం ఆసన్నమైందన్నారు.

చికెన్ స్టాళ్లను తొలగించాలి

విశాలాంధ్ర బ్యూరో - ముత్తుకూరు: ముత్తుకూరు బస్టాండ్ నుండి శాంతినగర్ కెళ్లే సిమెంట్ రోడ్డుపై గత కొన్నేళ్లుగా ఉన్న చికెన్ అంగళ్లను తొలగించి మరోచోటికి మార్చాలని శాంతినగర్ కు చెందిన పలువురు రోడ్డుకు అడ్డంగా కొయ్యలను అడ్డుగా పెట్టి మంగళవారం నిరసన కార్యక్రమం తెలిపారు. బస్టాండ్ నుండి శాంతినగర్ కి వెళ్ళే సిమెంట్ రోడ్డు పక్కనే గత ఎన్నికల ముందు పంచాయతీ స్థలంలో ఈ చికెన్ స్టాళ్లు ఉండేవి. అయితే ఆ స్థలంలో గత ప్రభుత్వం అన్న క్యాంటీన్ పెట్టేందుకై వాటీ ని అక్కడ్నుంచి తొలగించడంతో అంగల్ యజమానులు పక్కనే శాంతినగర్ కు వెళ్లే సిమెంట్ రోడ్డుపై పెట్టు కున్నారు. అయితే ఆ స్థలం వివాదాలు కారణంగా అక్కడ అన్న క్యాంటీన్ ను పెట్టలేకపోయారు. అప్పటినుంచి నాలుగేళ్లపాటు ఈ సిమెంట్ రోడ్డుపైనే చికెన్ అంగళ్లు ఉండిపోయాయి. వీటిని అక్కడి నుంచి తొలగించాలంటే పలుమార్లు ఆ శాంతినగర్కు చెందిన నివాసులు స్థానిక ప్రజా ప్రతి నిధులకు, అధికారులకు విన్నవించిన ప్రయోజనం లేకుండా పోయింది. ఆ మార్గం వెళ్లాలంటే చికెన్ అంగళ్లు ముందు బైకులు వేసుకొని వచ్చేవాళ్ళు పోయేవాళ్ళు రద్దీగా ఉండేది. కారులో వెళ్లే వాళ్లయితే కనీసం 20 మీటర్ల దూరంపాటు 15 నుండి 20 నిమిషాలు పడుతుంది. దీంతో ఆగ్రహించిన స్థానికులు ఆ రోడ్డుపై రెండువైపులా ఎవరు రానీయకుండా అడ్డుగా భారీ గేట్లు నిర్మించి నిరసన తెలిపారు. దీంతో ఎస్ఐ శివకృష్ణారెడ్డి అధికారులతో చర్చించి వాటిని తొలగించే ప్రయత్నం చేస్తానని హామీ ఇవ్వడంతో స్థానిక శాంతించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నవీద్ బాష, స్థానికులు పాల్గొన్నారు.

స్వర్ణ భారత్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడు కోవాలనే ఉద్దేశంతో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని, నెల్లూరు జిల్లా వెంకటాచలంలోని స్వర్ణ భారత్ ట్రస్ట్ ఆవరణలో 13 జనవరి 2023 శుక్రవారం ఉదయం 8.30 గంటల నుంచి 10 గంటల వరకు ముగ్గుల పోటీలు నిర్వహిం చనున్నారు. ఈ పోటీల్లో పాల్గొనదలచిన వారు ఉదయం ఎనిమిది గంటలకు స్వర్ణభారత్ ట్రస్ట్, వెంకటాచలంకు చేరాలి. పోటీలలో పాల్గొనే మహిళలు వారికి కావలసిన ముగ్గు రంగులను వారే తెచ్చుకోవాల్సి ఉంటుంది. ముగ్గుపొడి మాత్రమే ట్రస్టు వారు అందజేస్తారు. పోటీల్లో గెలుపొందిన మహిళలకు మొదటి బహుమతి రూ. 20 వేలు, రెండవ బహుమతి రూ. 15 వేలు, మూడవ బహుమతి రూ.10 వేలు, కన్సోలేషన్ బహుమతి రూ. 5 వేలు (ఇద్దరికి) చొప్పున నగదు బహుమతులు అందించనున్నారు. ఈ బహుమతులు 13 జనవరి 2023 వ తేదీన 11 గంటల నుంచి జరుగుతాయని 'సంక్రాంతి సంబరాలు' కార్యక్రమంలో ముప్పవరపు వెంకయ్య నాయుడు ఇతం ప్రముఖుల చేతుల మీదుగా అందించనున్నారు.

వక్ఫ్ భూములు కబ్జాచేసి అడంగల్‌లో పేర్లు మార్చారు..

కలెక్టర్‌కు ఏపీ ముస్లిం ఫెడరేషన్ వినతి

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: నెల్లూరు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో స్పందన కార్యక్రమంలో కలెక్టర్ చక్రధర్‌బాబుకి ముస్లిం ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధికార ప్రతినిధి మొహమ్మద్ జియా ఉల్ హక్ ఆధ్వర్యంలో కలిసి వినతి పత్రం సమర్పించారు. వక్ఫ్ భూములు ఖబ్జా చేసి అడంగల్ లో పేరులు మార్చేశారు. నెల్లూరు జిల్లా నెల్లూరు నగరంలో అతి పురాతన కాలం జామియా మసీదుకు సంబంధించిన భూమి తిరుపతి జిల్లా కోట లో 30 ఎకరాల జామియా మసీదు వక్ఫ్ భూములు అన్యాక్రాంతం పట్టించుకొని అధికారులు పెద్దలు తమ భూములను మసీదు ఇమామ్ల నిర్వాహణ కోసం కోట మజా రా సర్వే నెంబరు 861 లో 7 ఎకరాల 14 సెంట్లు సర్వే నెంబరు 427 - 1 లో 7 ఎకరాల 11 సెంట్లు 427- 2 లో 0.04 సెంట్లు 427-3 లో 0. 05 సెంట్లు, సర్వే నెంబర్లు 1592 , 1597 , 1598 లలో 15 ఎకరాలు మొత్తం దాదాపు 30 ఎకరాల వక్ఫ్ భూములు వున్నాయి. డై క్లాట్లో ఇనామ్ భూములు గా వున్నాయి. భూములు ఖబ్జా చేసి అడంగల్ లో పేరులు మార్చేసి దర్జాగా సొంత భూమీ లాగా అనుభవిస్తూ ఇతరులకు అమ్మడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ విషయం మసీదు పెద్దలు వక్ఫ్ బోర్డు అధికారులు దృష్టికి తీసుకోపోయిన పట్టించు కోలేదు. దీనిపై చర్యలు తీసుకొని అడంగల్లో నుంచి కబ్జాదారుల పేర్లు తొలగించి మసీదు భూమికి సర్వే చేయించి మసీదు ఆస్తులను కాపాడి ముస్లిం మైనార్టీలకు న్యాయం చేయాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమం లో మొహమ్మద్ జియా ఉల్ హక్, మౌలానా అబ్దుల్ అజీజ్, సందాని బాషా, హాజీ మొహమ్మద్ హనీఫ్, మొహమ్మద్ ఉమర్, షేక్ ముజాహిద్, హాఫీజ్ ఉల్లా, రహమాన్, అఫ్జల్ పాల్గొని కాలెక్టర్‌కి వినతి పత్రం అందించారు.

జీవో నెంబర్ 1ని రద్దు చేయాలని నిరసన

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: జీవో నెంబర్ 1ని రద్దు చేయాలని కోరుతూ సిఐటియు నాయకులు నిరసన తెలపారు. బెంగళూరులో జనవరి 18 -23 వరకు సిఐటియు అఖిలభారత మహాసభలు జరుగు తున్న సందర్భంగా జయప్రదం చేయాలని కోరుతూవేదాయపాలెంలోని సిఐటియు నెల్లూరు రూరల్ కార్యాలయం వద్ద జెండా ను సిఐటియు నెల్లూరు జిల్లా కార్యదర్శి కటారి అజయ్ కుమార్ ఆవిష్కరించారు. అనంతరం వైయస్సార్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన జీవో నెంబర్: 1ని రద్దు చేయాలని కోరుతూ నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు నెల్లూరు జిల్లా కార్యదర్శి కటారి అజయ్ కుమార్ మాట్లాడుతూ మత విద్వేషకర, విభజన శక్తుల ఓటమి, ఉదారవాద విధానాలు, సామ్రాజ్యవాద శక్తుల కుట్రలకు వ్యతిరేకంగా కార్మిక వర్గ ఐక్యత-తీవ్ర పోరాటాలు అనే నినాదంతో సిఐటియు అఖిల భారత17వ మహాసభలు జరుగుతున్నాయని తెలియజేశారు. సిఐటియు నెల్లూరు రూరల్ కార్యదర్శి కిన్నెర కుమార్ మాట్లాడుతూ. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం జీవో నెంబర్ 1ని తీసుకువచ్చారని, ఇది చీకటి జీవో అని అన్నారు. ఇది ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసే జీవో అని అన్నారు. ప్రజాసంఘాల ఆందోళనలు చేసేందుకు వ్యతిరేకంగా వచ్చిన జీవో అని అర్థమవుతుందన్నారు. ప్రజా సంఘాల ఆందోళనలను చూసి ఈ ప్రభుత్వానికి భయం పట్టుకుందని అన్నారు. అందుకే నిర్బంధ ఖండా చేయాలని చూస్తున్నారన్నారు. ఇది రాజ్యాంగ విరుద్ధంగా ఉంది అని అన్నారు రాజ్యాంగంలోనే భావ ప్రకటన స్వేచ్ఛ అనేది హక్కుగా ఉంది అని అన్నారు. ఈ రాజ్యాంగాన్ని ఉల్లంఘించి కొత్త రాజ్యాంగాన్ని రాస్తున్నారేమో జగన్మోహన్ రెడ్డికి అర్థం కావడం లేదని అన్నారు. ఇప్పటికైనా జీవో నెంబర్ 1ని రద్దు చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి సిఐటియు నెల్లూరు రూరల్ అధ్యక్షులు కొండ ప్రసాద్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో రూరల్ సిఐటియు కార్యదర్శి వర్గ సభ్యులు దేవతార్ డి సంపత్ కుమార్, కార్మికులు పాల్గొన్నారు.